అమిత్‌షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

● ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు జీవన్‌రాజ్ రాథోడ్


నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

బంజారాహిల్స్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎన్ఎస్‌యూఐ ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు జీవన్‌రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ బంజారాహిల్స్‌లో బుధవారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడంతో పాటు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జీవన్‌రాజ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలనే ఉద్దేశంతో అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. అంతటి మహనీయుడి పట్ల బాధ్యతాయుత పదవిలో ఉన్న అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు.

కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా ప్రేంరాజ్


ప్రేంరాజ్

ఖైరతాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా సీనియర్ బీజేపీ నేత ప్రేంరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. ప్రస్తుతం ఆయన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేస్తున్నారు. తన సేవలను గుర్తించి కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియమించినందుకు ప్రేంరాజ్ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి, ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

శివ, ఆంజనేయస్వామి ఆలయంలో నేడు దీపస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

ఎర్రగడ్డ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ శాస్త్రీనగర్‌లోని శివ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం నూతన దీపస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా నాగదేవతలు, నందీశ్వర విగ్రహాల పునః ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విగ్రహ దాతలు డీఎస్పీ చింతపల్లి వంశీమోహన్ రెడ్డి, చింతపల్లి శోభారెడ్డి, గూడూరి శ్రీధర్ రెడ్డి, గూడూరి కల్యాణిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు వెల్లడించారు. ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం, మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు.


లక్ష్మీగణపతి హోమంలో పాల్గొన్న అయ్యప్పస్వాములు

ఘనంగా అయ్యప్పస్వామి మండల పూజ

పంజాగుట్ట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జీటీఎస్ కాలనీలోని వీరాంజనేయ భవానీశంకర అయ్యప్ప సహిత సాయిబాబా ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి మండల పూజ మహోత్సవం వైభవంగా జరిగింది. లక్ష్మీగణపతి హోమం, సర్వాభిషేకం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్పస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదం అందించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి గుమ్మడిదళ్ల సుధాకర్, ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ, లక్ష్మీనారాయణ మూర్తి, అర్చకులు ఫణిందర్ శర్మ, శశికాంత్, నర్సింహ మూర్తి, మహేష్ శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.


క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజేత జట్టు సభ్యులు

విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలి

ఎర్రగడ్డ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రీడారంగంలో ప్రావీణ్యం సంపాదించాలని డాన్ బాస్కో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ థామస్ అక్వినాస్ సూచించారు. బుధవారం ఎర్రగడ్డలోని డాన్ బాస్కో స్కూల్‌లో డాన్ బాస్కో క్రికెట్ ప్రీమియం లీగ్ టి20 ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్ ఇన్చార్జి బాలరాజు మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్లో ఆరు టీంలు పాల్గొన్నాయని, ఎన్నారై ఇంటర్ కాలేజ్ టీం విజేతగా నిలవగా, మాస్టర్స్ జూనియర్ కాలేజ్ రన్నర్‌గా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు ట్రోఫీ, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్, రాజబాబు, కోఆర్డినేటర్ అబ్దుల్ సమీర్, యాసిన్, శ్యామ్, రమణ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


ఖైరతాబాద్ ఎల్ఈఎఫ్ చర్చిలో క్రిస్మస్ సందేశాన్ని ఇస్తున్న బ్రదర్ అబ్రహం


దమస్కస్ చర్చిలో భక్తులతో చర్చి పాస్టర్ పాల్ కరుణాకర్

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

ఖైరతాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్, చింతలబస్తీ, లక్డీకాపూల్‌లోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖైరతాబాద్ ఎల్ఈఎఫ్ చర్చితో పాటు లక్డీకాపూల్ లూథరన్ చర్చి, చింతలబస్తీలోని మేరీమాత చర్చిలలో నిర్వహించిన ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఎల్ఈఎఫ్ చర్చిలో బ్రదర్ జాన్, బ్రదర్ జాషువాలు పాటల ఆరాధన చేయ గా బ్రదర్ అబ్రహం క్రీస్తు జననంపై ఆయన ప్రసంగించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడిగా గడిపారు.


ఫిలింనగర్ పటేల్‌నగర్‌లో ఇమ్మాన్యుయేల్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మన్నె గోవర్ధన్‌రెడ్డి


పీపుల్స్ ప్లాజా వద్ద వింటర్ ఉత్సవ్ మేళాలో సందర్శకులకు బహుమతులు, చాక్లెట్లు ఇస్తున్న శాంటాక్లాజ్

వైద్య సిబ్బందిపై మహిళ దాడి.. కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బందిపై ఓ మహిళ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా దాడి చేసి ఆసుపత్రిలోని వస్తువులను పగులగొట్టింది. చెన్నైకి చెందిన డాక్టర్ హర్షవర్థిని జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ వీవీఆర్ పాయ్ స్కిన్ క్లినిక్‌లో ఆపరేషన్ హెడ్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 23 తస్వీర్ తబసమ్ అనే విద్యార్థిని స్కిన్ పీలింగ్ చేయాలని కోరింది. వైద్య సిబ్బంది తల్లిని తీసుకువచ్చి మాట్లాడుకోవాలని సూచించారు. మరుసటి రోజు తబసమ్ మరోసారి వచ్చింది. వైద్య సిబ్బంది మాట్లాడే లోపు తబసమ్ తల్లి పర్వీన్ బేగం ఆస్పత్రిలోని వస్తువులను, అద్దాలను పగులగొట్టింది. వైద్య సిబ్బందిపై చేయిచేసుకుంది. హర్షవర్థిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

అల్వాల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి విక్రయించే మచ్చబొల్లారం దిన్నెబస్తీకి చెందిన సీహెచ్.రవి(56) బుధవారం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. మచ్చబొల్లారం తోట పెంటారెడ్డి గార్డెన్ సమీపంలోని చర్చి వద్ద ఎర్తింగ్ కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్‌పై ఐరన్ ప్లేట్‌ను తొలగించే ప్రయత్నంలో ఇలా జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి


చిన్నారికి పండ్లు, పుస్తకాలను అందజేస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి


మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకల్లో బీజేపీ ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డిని సత్కరిస్తున్న చంద్రుబాబా

ఖైరతాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నాయకులు సైతం మెచ్చుకునే రాజకీయ నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ మార్కెట్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నేత చంద్రుబాబా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చింతల రామచంద్రారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీకి ఉత్తమ సేవలందించిన వారికి మెమెంటోలు ఇచ్చి సత్కరించారు. ప్రేంరాజ్, ఎన్‌డీ నగేష్, రామ్మోహన్‌రావు, ఆదర్శ్ వంశీకర్, మల్లేష్ యాదవ్, లాల్ హీరా, పరమానంద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితులకు పండ్ల పంపిణీ

బంజారాహిల్స్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకొని బుధవారం బంజారాహిల్స్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలోకి చికిత్స పొందుతున్న రోగులకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారులతో మాట్లాడారు. తల్లిదండ్రులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. చిన్నారులు విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను, పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు గౌతమ్‌రావు, పెద్దిరెడ్డి, ప్రేంసింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన


ఖైరతాబాద్ రాజ్‌నగర్ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్‌తో పాటు ప్రతినిధులను ఎమ్మెల్యే దానం నాగేందర్ అభినందించి సత్కరించారు.
- ఖైరతాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి)


వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో బైక్‌లను చోరీ చేస్తున్న నిందితుడి అరెస్ట్

బౌద్ధనగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న నిందితుడితో పాటు చోరీ వాహనాలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు రిసీవర్లను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్‌లు వివరాలను వెల్లడించారు. ఫలక్‌నామా తీగలకుంట ప్రాంతానికి చెందిన మహ్మద్ సమీర్ అలియాస్ షేక్ హషమ్(28) ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. పదోతరగతి వరకు చదువుకున్న సమీర్ అఫ్జల్‌గంజ్‌లో పెట్రోల్‌బంక్‌లో పనిచేశాడు. తర్వాత ఏసీ మెకానిక్‌గా పనిచేసేవాడు. తాగుడుతో పాటు గంజాయికు బానిస అయ్యాడు. సంపాదన సరిపోకపోవడం, విలాసవంతమైన జీవితాన్ని గడపాలనే కోరికతో బైకులు దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. దొంగిలించిన ద్విచక్ర వాహనాలను విక్రయించడానికి పథకం వేసేవాడు. గాంధీ ఆస్పత్రి, ఉస్మానియా ఆస్పత్రి, చార్మినార్ ఇలా నగరంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ స్థలాలపై దృష్టి సారించేవాడు. గాంధీ ఆస్పత్రిలో 4, ఉస్మానియా ఆస్పత్రిలో 4, ప్రభుత్వ యునానీ ఆస్పత్రిలో 1 మొత్తం తొమ్మిది ద్విచక్ర వాహనాలను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజీల ఆధారంగా బుధవారం నిందితుడిని గాంధీ ఆస్పత్రి వద్ద అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఐదు వాహనాలను, బైకులు కొనుగోలు చేసిన రిసీవర్ల నుంచి నాలుగు వాహనాల విడిభాగాలను మొత్తం నాలుగు లక్షల రూపాయల విలువ చేసే వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య పర్యవేక్షణలో ఏసీపీ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

● సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ
● యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సర్వే రిపోర్ట్ విడుదల



సర్వే నివేదికను విడుదల చేస్తున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ తదితరులు

పంజాగుట్ట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య అవినీతి అని, ప్రతి ప్రభుత్వ శాఖలో అవినీతి ఉందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రధాన సలహాదారు లక్ష్మీనారాయణ, సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్రతో కలిసి ఈ సర్వే నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతీ కార్యాలయంలో ఉద్యోగి కుర్చీ వెనుక నేను లంచం తీసుకోను అని స్టిక్కర్ అంటించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బ్రోకర్లు ఉండకూడదని, ప్రతి ఫైలు పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అన్ని ఫైళ్లను వెబ్‌సైట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడా నగదు చెల్లింపులు లేకుండా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్ర మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 14,345 మందిని సర్వే చేశామన్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి అధికంగా జరుగుతోందని, 76.7 శాతం మంది ఈ విషయం చెప్పారన్నారు. ఆ తర్వాత విద్యుత్తు శాఖ 59.7 శాతం, రిజిస్ట్రేషన్ శాఖ 55.4 శాతం, పోలీస్ శాఖ 52.3 శాతం, మున్సిపల్ శాఖ 49.4 శాతం, ఎక్సైజ్ శాఖ 47.8 శాతం, ట్రెజరీ శాఖ 46.4 శాతం, రవాణా శాఖ 42.1 శాతం మేర అవినీతి జరుగుతోందని.. అటవీ శాఖలో అతి తక్కువగా 28.2 శాతం అవినీతి ఉన్నట్లు తేలిందని రాజేంద్ర వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె.దేవేందర్, కె.రమేష్ బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బి.రాజేశ్, కె.ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి

బర్కత్‌పుర, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏపీ సత్యసాయి జిల్లా కదిరి మండలం చిగుమానూరు గ్రామానికి చెందిన బాల్ నాయక్ భార్య సాలె బాయి(49) నగరానికి వచ్చే కాచిగూడ పరిసర ప్రాంతాలలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నది బర్కత్ పుర చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాలె బాయిని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రకుమార్ తెలిపారు. పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం ఉందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో 55 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి బుధవారం రాత్రి పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

●రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

రాంనగర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగాన్ని సవరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ,రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీభవన్‌లో రాష్ట్ర బీసీ లెక్చరర్స్ సంఘం సమావేశం అసోసియేషన్ అధ్యక్షుడు కె సుదర్శన్, విఠల్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీలకు ఎస్సీ, ఎస్టీల మాదిరిగా అట్రాసిటి ప్రొటెక్షన్ కల్పించాలని అన్నారు. బీసీ ఉద్యోగ ఖాళీలను అన్ని శాఖల్లో భర్తీ చేయాలని అన్నారు. బీసీ విద్యార్థుల సంక్షేమం, ఉన్నత చదవులకు ప్రోత్సాహకాలు కల్పించాలని అన్నారు. బీసీ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్, మామిడి విఠల్, కోశాధికారి గుడిగె కొండయ్య, పరశురాం, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు స్రవంతి, వెంకట్ రాములు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ రైతు నాగరత్నంనాయుడు తదితరులు


సమావేశంలో పాల్గొన్న కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, మోహన్‌నాయుడు తదితరులు

ప్రకృతి ఒడిలో సంక్రాంతి సంబురాలు

● జనవరి 11న నిర్వహించేందుకు ఏర్పాట్లు

బంజారాహిల్స్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాంక్రీట్ జంగిల్‌కు దూరంగా అటవీ ప్రాంతానికి, ప్రకృతి వనాలకు దగ్గరగా ఈసారి సంక్రాంతి సంబురాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రైతు నాగరత్నంనాయుడు తెలిపారు. బుధవారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సంక్రాంతి వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామోజీ ఫిలిం సిటీ సమీపంలోని నైరా గ్రామంలో జనవరి 11న సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో పల్లె వాతావరణాన్ని గుర్తుచేసేలా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకల్లో పాల్గొనే వారికి కుండల తయారీ పోటీ, ముగ్గుల పోటీ, టగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక క్రీడలు ఉంటాయన్నారు. అదే విధంగా బీడుభూమిలో తాను ఎన్నో ప్రయోగాలు చేసిన పంట పొలాలు, వ్యవసాయ అద్భుతాలను సైతం నగరవాసులకు పరిచయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయ రంగంలో తాను చేసిన ప్రయోగాలకు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి 437 అవార్డులు లభించినట్లు ఆయన పేర్కొన్నారు. నగర వాసులకు ప్రకృతి, మొక్కల విలువ తెలియజేసేందుకు ఈ సారి సంక్రాంతి వేడుకలను నాగరత్నం నాయుడు వ్యవసాయ క్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాంబాబు పొన్నాన తదితరులు పాల్గొన్నారు.

వేడుకలను విజయవంతం చేయాలి..

బేగంపేట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సామాజిక ఐక్యతా సాధనతో పాటు వివిధ రంగాల్లో ఎదుగుదల, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ పేర్కొన్నారు. కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్, జంట నగరాల కమ్మ సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల సన్నాహక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్సార్‌నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షుడు మోహన్‌నాయుడు అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 5వ తేదీన బాచుపల్లిలోని కాసాని కౌసల్య ఫామ్స్ వేదికగా నిర్వహించే సంక్రాంతి వేడుకల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారంతా తమ మూలాలను మర్చిపోకుండా సంస్కృతి, సాంప్రదాయాలను, కుటుంబ మర్యాదలను భావితరాలకు వారసత్వంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, డాక్టర్ గంగవరపు సురేష్‌కుమార్, సేవా సమితి ప్రతినిధులు రాజారావు, మొక్కపాటి వీర రాఘవయ్య, జాన్సీ కిషోర్, అనిల్, సంపత్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364





సెయింట్ మెరీస్ చర్చిలో ప్రార్థనల అనంతరం శుభాకాంక్షలు తెలుపుకుంటున్న యువతులు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



బొల్లారం హోలీ ట్రినిటీ చర్చిలో ప్రత్యేక గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు



బౌద్ధనగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ తదితరులు

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు



లాల్‌బజార్‌లోని వెస్లీ గారిసన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రెవరెండ్ ఫాదర్ రాజేశ్వర్



తిరుమలగిరి, లోతుకుంట, అల్వాల్‌లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లను విద్యుత్ దీపాలు, క్రిస్మస్ ట్రీ, స్టార్‌లతో అలంకరించుకున్నారు. యేసు జననానికి సంబంధించిన పాటలను ఇళ్లల్లో ప్లే చేశారు. (తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి)

మారేడుపల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి అంబేడ్కర్‌నగర్ బస్తీలో గల షారోన్ సీజీఎం మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ పాల్గొన్నారు. భక్తుల సామూహిక ప్రార్థనలు ఆరాధన కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మందిర పాస్టర్ బెన్హర్, అధ్యక్షుడు దాస్, ప్రతినిధులు బాబురావు, అబ్రహం, ఎబినేజర్, రాజు, జయరాజ్, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మన్ సంతోష్‌యాదవ్ పాల్గొన్నారు.

బేతనీయ చర్చిలో..

మారేడుపల్లి, డిసెంబర్ 25(ఆంధ్రజ్యోతి): సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్‌లోని బేతనీయ చర్చిలో పాస్టర్ జోనాథన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రార్థనలు, ఆరాధన కార్యక్రమాలతో చర్చి భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నా రు. కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు గణపతి, కే.దాస్, ప్రసాద్, ప్రేమ్, జీవన్ తదితరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.



సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ బసలికా చర్చిలో ప్రార్థనలు

సెయింట్ మేరీస్ బసలికాలో..

రెజిమెంటల్‌బజార్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ బసలికా చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు సందడిగా జరిగాయి. ప్రార్థనల అనంతరం క్రైస్తవులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సెల్ఫీలు దిగుతూ ఉత్సహంగా గడిపారు.



బేతనీయ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్ జోనాథన్, ప్రతినిధులు

బొల్లారం తిరుమలగిరిలో..

తిరుమలగిరి డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): బొల్లారం తిరుమలగిరిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బొల్లారంలోని హోలీ ట్రినిటీ చర్చిలో సంగ కాపరి చార్ల్స్ వెస్లీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సుమారు 5000 మంది క్రైస్తవులు పాల్గొన్నారు. లాల్‌బజార్‌లోని గ్యారిసన్ వెస్లీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. తిరుమలగిరి విలేజ్, లాల్‌బజార్ ఈసీఐఎల్, రామకృష్ణాపురం తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రెవరెండ్ ఫాదర్ రాజేశ్వర్ సోలమన్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ యేసు జననం గురించి వివరించారు. కమిటీ సభ్యులు కోశాధికారి పులి గాబ్రియల్, సెక్రటరీ జేమ్స్ ఉదయ్, స్టీవర్డ్ సునీల్, ఉమెన్ సెక్రటరీ సుకన్య, తెలంగాణ ఉద్యమకారుడు డప్పుల శేఖర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లలో..

బౌద్ధనగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బౌద్ధనగర్‌లోని సీఎస్ఐ వెస్లీ, శ్రీనివాస్‌నగర్ చర్చి, చిలకలగూడలోని వెస్లీ చర్చి, సీతాఫల్‌మండిలోని చర్చిల్లో క్రైస్తవులు పెద్దసంఖ్యలో ప్రార్థనలు నిర్వహించారు. బౌద్ధనగర్ అంబర్‌నగర్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, నాయకులు బెజ్జంకి రాజేశ్ పాల్గొన్నారు. పాదర్ ఇమ్మాన్యుయేల్ వారిని ఘనంగా సత్కరించారు.



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి బుధవారం లాలాపేట్‌లోని లోగోస్ గాస్పల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న జంపన ప్రతాప్ తదితరులు

సికింద్రాబాద్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ఓల్డ్ మడ్‌ఫోర్ట్ శ్రీమణికంఠ భక్తి సమాజం ఆధ్వర్యంలో తీరు తులకాంతమ్మ ఆలయ ఆవరణలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ కనులపండువగా జరిగింది. అయ్యప్ప నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. నీలకంఠన్‌స్వామి 18వ పడిపూజను నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జంపన ప్రతాప్‌ను అయప్ప మాలధారులు ఘనంగా సత్కరించారు. వేడుకల్లో గురుస్వాములు మధు, యాదగిరి, గణేశ్, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సర్వే నివేదికను విడుదల చేస్తున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సర్వే రిపోర్ట్ విడుదల

పంజాగుట్ట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య అవినీతి అని, ప్రతి ప్రభుత్వ శాఖలో అవినీతి ఉందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రధాన సలహాదారు లక్ష్మీనారాయణ, సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్రతో కలిసి ఈ సర్వే నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతీ కార్యాలయంలో ఉద్యోగి కుర్చీ వెనుక నేను లంచం తీసుకోను అని స్టిక్కర్ అంటించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బ్రోకర్లు ఉండకూడదని, ప్రతి ఫైలు పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అన్ని ఫైళ్లను వెబ్‌సైట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడా నగదు చెల్లింపులు లేకుండా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్ర మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 14,345 మందిని సర్వే చేశామన్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి అధికంగా జరుగుతోందని.. 76.7శాతం మంది ఈ విషయం చెప్పారన్నారు. ఆ తర్వాత విద్యుత్తు శాఖ 59.7శాతం, రిజిస్ట్రేషన్ శాఖ 55.4 శాతం, పోలీస్ శాఖ 52.3 శాతం, మున్సిపల్ శాఖ 49.4 శాతం, ఎక్సైజ్ శాఖ 47.8 శాతం, ట్రెజరీ శాఖ 46.4 శాతం, రవాణా శాఖ 42.1 శాతం మేర అవినీతి జరుగుతోందని.. అటవీ శాఖలో అతి తక్కువగా 28.2 శాతం అవినీతి ఉన్నట్లు తేలిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె.దేవేందర్, కె.రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బి.రాజేశ్, కె.ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

బర్కత్‌పుర : రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏపీ సత్యసాయి జిల్లా కదిరి మండలం చిగుమానూరు గ్రామానికి చెందిన బాల్ నాయక్ భార్య సాలె బాయి(49) నగరానికి వచ్చే కాచిగూడ పరిసర ప్రాంతాలలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నది బర్కత్ పుర చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాలె బాయిని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రకుమార్ తెలిపారు. పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు కాచిగూడ రైల్వే పిఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం ఉందా నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో 55 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి బుధవారం రాత్రి పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎల్లప్ప తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో బైక్‌లను చోరీ చేస్తున్న నిందితుడి అరెస్ట్



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్



పోలీసులు స్వాధీనం చేసుకున్న బైకులు

బౌద్ధనగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న నిందితుడితో పాటు చోరీ వాహనాలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు రిసీవర్లను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్‌లు వివరాలను వెల్లడించారు. ఫలక్‌నామా తీగలకుంట ప్రాంతానికి చెందిన మహ్మద్ సమీర్ అలియాస్ షేక్ హషమ్(28) ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. పదోతరగతి వరకు చదువుకున్న సమీర్ అఫ్జల్‌గంజ్‌లో పెట్రోల్‌బంక్‌లో పనిచేశాడు. తర్వాత ఏసీ మెకానిక్‌గా పని చేసేవాడు. తాగుడుతో పాటు గంజాయికు బానిస అయ్యాడు. సంపాదన సరిపోకపోవడం, విలాసవంతమైన జీవితాన్ని గడపాలనే కోరికతో బైకులు దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. దొంగిలించిన ద్విచక్ర వాహనాలను విక్రయించడానికి పథకం వేసేవాడు. గాంధీ ఆస్పత్రి, ఉస్మానియా ఆస్పత్రి, చార్మినార్ ఇలా నగరంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ స్థలాలపై దృష్టి సారించేవాడు. గాంధీ ఆస్పత్రిలో 4, ఉస్మానియా ఆస్పత్రిలో 4, ప్రభుత్వ యునానీ ఆస్పత్రిలో 1 మొత్తం తొమ్మిది ద్విచక్ర వాహనాలను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజీల ఆధారంగా బుధవారం నిందితుడిని గాంధీ ఆస్పత్రి వద్ద అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఐదు వాహనాలను, బైకులు కొనుగోలు చేసిన రిసీవర్ల నుంచి నాలుగు వాహనాల విడిభాగాలను మొత్తం నాలుగు లక్షల రూపాయల విలువ చేసే వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య పర్యవేక్షణలో ఏసీపీ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

వైద్య సిబ్బందిపై మహిళ దాడి.. కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బందిపై ఓ మహిళ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా దాడి చేసి ఆసుపత్రిలోని వస్తువులను పగులగొట్టింది. చెన్నైకి చెందిన డాక్టర్ హర్షవర్ధిని జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ వీవీఆర్ పాయ్ స్కిన్ క్లినిక్‌లో ఆపరేషన్ హెడ్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 23 తన్వీర్ తబసమ్ అనే విద్యార్థిని స్కిన్ పీలింగ్ చేయాలని కోరింది. వైద్య సిబ్బంది తల్లిని తీసుకువచ్చి మాట్లాడుకోవాలని సూచించారు. మరుసటి రోజు తబసమ్ మరోసారి వచ్చింది. వైద్య సిబ్బంది మాట్లాడే లోపు తబసమ్ తల్లి పర్వీన్ బేగం ఆస్పత్రిలోని వస్తువులను, అద్దాలను పగులగొట్టింది. వైద్య సిబ్బందిపై చేయిచేసుకుంది. హర్షవర్ధిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



వాజ్‌పేయి శత జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్



అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ



కంటోన్మెంట్ 1 వార్డులో మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

మారేడుపల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): దేశంలోని సమస్యలపై అనర్గళంగా మాట్లాడి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశానికి సుపరిపాలన అందించి, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి అత్యుత్తమ ప్రధానిగా అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కొనియాడారు. బుధవారం బీజేవైఎం సిటీ అధ్యక్షుడు మద్దూరి శివాజీ ఆధ్వర్యంలో మారేడుపల్లి షెనై క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు జరుగనున్న క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల పాల్గొన్నారు. అంతకు ముందు, దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో ఎంపీ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్లం శివకుమార్‌యాదవ్‌తో పాటు పాల్గొన్నారు.

మారేడుపల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రిగా వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జె.రామకృష్ణ కొనియాడారు. బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో షెనాయ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌కి ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ భారత రత్న, దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.



వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నేత మేకల సారంగపాణి తదితరులు

బోయినపల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రిగా వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బోయినపల్లి 1వార్డు బీజేపీ నాయకుడు రాయల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతిని పురస్కరించుకుని బోయినపల్లి కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్ వద్ద వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు రాయల్ కుమార్, శంకర్, ప్రేమ్‌కుమార్ ముదిరాజ్, రాకేష్, శ్రీరాములుయాదవ్, అశోక్, దినేష్, ఏకాంబరం, సంతోష్ పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

చిలకలగూడ(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి రందర్భంగా లాలాగూడ కేంద్రీయ రైల్వే ఆసుపత్రి వద్ద ఆయన చిత్రపటానికి బీజేపీ మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి, దిశ కమిటీ సభ్యురాలు శారద మల్లేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బౌద్ధనగర్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను బుధవారం సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. మధురానగర్ కాలనీలో జరిగిన ఈ వేడుకల్లో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- వారాసిగూడ చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నేతి సత్యనారాయణగౌడ్, దత్తు, రఘు, సుధాకర్, ఓములు, శ్యామ్, చైతన్య పాల్గొన్నారు.



వాజ్‌పేయి జయంతి సందర్భంగా చిలకలగూడ, బీజేపీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పార్టీ నాయకుడు మేకల చంద్రశేఖరరావు (ఇంద్రన్న) ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు (చిలకలగూడ,ఆంధ్రజ్యోతి)



లాలాగూడ రైల్వే కేంద్రీయ ఆస్పత్రి వద్ద దిశ కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్ తదితరులు



వారాసిగూడ చౌరస్తాలో వాజ్‌పేయి జయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నేత రవిప్రసాద్‌గౌడ్ తదితరులు



దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని బోయినపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్. - బోయినపల్లి, ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364